


## 20న చలో ఇందిరా పార్క్

### తెలంగాణ పోరు దీక్షకు తరలి రావాలి




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 10-1-2026 | పేజీలు : 10






# విద్యా బోధన, పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 09: కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, ప్రభుత్వ సంక్షమ పాఠశాలలు వసతి గృహాలు క్లీనింగ్ యాక్టివిటీ, ఇంకా మెరుగైన వసతులు అమలుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం కుల్చారం మండలం కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి బాలికలకు అమలవుతున్న సౌకర్యాలు, విద్యా బోధన, పరిసాల పరిశుభ్రత, మెనూ, సంబంధిత వాటిని క్షణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారు లతో జిల్లాలో ఉన్న అన్ని కేజీబీవీల , సంక్షమ పాఠశా లల్లో వసతి గృహాలు ప్రత్యేక పరిశీలనలు చేయాలని ఆదేశించడం జరిగింద న్నారు. ప్రస్తుతం ఉన్న వసతులు, ఇంకా మెరుగైన వసతులు, కల్పన సంక్రాంతి సెలవు దినాల్లో క్లీనింగ్ యాక్టివిటీ అమలు చేస్తున్నట్లు వివరిం చారు.సంక్రాంతి సెలవు దినాల వారం రోజుల్లో మరలా వారు సెలవులు తర్వాత తిరిగి వచ్చేసరికి పరిశుభ్రత, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తూ బాల,బాలికల చదువులకు ఎటువంటి అంతరా యం కలవ కుండా వసతులు మెరుగుపరచడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.పరిసరాల పరిశు భ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ తరగతి గదుల దగ్గర నుంచి, స్టోర్ రూమ్ , కిచెన్ షెడ్ వరకు, క్లీనింగ్ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.కే.జీ.బీ.వీలు , సంక్షమ పాఠశాలలో వసతి గృహాలు పరిశుభ్రతలో భాగంగా బాలికలకు ఆహ్లాదకరమైన వాతావరణ ం కల్పించడమే లక్ష్యం జిల్లావ్యాప్తంగా అన్ని కేజీ బీవీలు లతోపాటు అన్ని సంక్షమ వసతి గృహాలలో క్లీనింగ్ యాక్టివిటీ అమలు ఉపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నా రు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించి వారి విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంవిశేష కృషి చేస్తున్నట్లు వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, కుల్చారం తహసిల్దార్ శ్రీనివాసాచారి, సంబంధిత కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉపాధ్యా యులు సిబ్బంది పాల్గొన్నారు.



# అక్రమ మట్టి రవాణా పై ఎమ్మార్వో వివక్ష

- రెవెన్యూ ఇన్స్పెక్టర్ వస్తున్నాడంటూ మభ్యపెట్టిన ఎమ్మార్వో
- మండలంలో జోరుగా అక్రమ మట్టి రవాణా జరుగుతున్న అధికారులు నిద్రపోతున్నారు
- మనోహరాబాద్ మండలంలో అధికార నిర్లక్ష్యంతో గుడ్డి గుర్రం పళ్ళు తోముతున్న కలెక్టర్ పట్టించుకోరా జిల్లా కలెక్టర్ సిద్దసుద్ది లేదా అంటున్న ప్రజలు

4లో




# విద్య, క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలకు...

## ఘనంగా విష్ణు హైస్కూల్ 22వ వార్షికోత్సవం

### ముఖ్య అతిథిగా అదనపు ఎస్పీ మహేందర్

నర్సాపూర్, జనవరి 09 (ప్రజాజ్యోతి) విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు హైస్కూల్ 22వ వార్షికోత్సవ వేడుక శుక్రవారం పాఠశాల ఆవరణలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. పచ్చని ప్రకృతి ఒడిలో, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం లభించడం విద్యార్థుల అదృష్టమని ఆయన పేర్కొన్నారు.

**లక్ష్యసాధనకు.. కృషి: అదనపు ఎస్పీ**

తల్లిదండ్రుల కలలను సాకారం చేసేలా పట్టుదలతో చదవాలి, అప్పుడే ఉన్నత స్థాయి అధికారులుగా దేశానికి సేవ చేసే అవకాశం లభిస్తుందన్నారు. నేటి యువత సైబర్ నేరాలు, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.

**నైతిక విలువలు.. ముఖ్యం**

చదువుతో పాటు సమాజంలో నైతిక విలువలు, గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ సెక్రటరీ శ్రీ సాయి సుమంత్ ఆకాంక్షించారు. బి.వి.రాజు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే మాట్లాడుతూ.. సంస్థ చైర్మన్ కె.వి. విష్ణురాజు మార్గదర్శకత్వంలో విద్యార్థులకు అత్యుత్తమ ప్రాథమిక విద్యను అందిస్తున్నామని తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. భరతనాట్యం, కూచిపూడి వంటి శాస్త్రీయ నృత్యాలతో పాటు మోడరన్ డాన్స్‌లు, డీజే పాటలతో పాఠశాల ప్రాంగణం మారుమోగింది. ఈ వేడుకల్లో ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా. లక్ష్మప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, డీన్స్, మేనేజర్ బాపిరాజు, ఏఓ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# రియల్ హీరో హనుమంతన్న



**అడిగినవారికి అండదండలుగా ఉంటాడు,,,,**

**,, సాహసం ఆత్మస్థైర్యం ఆయన సహజ గుణాలు,,,,,,**

**అధికారం రాకున్నా సేవలో ఉంటాడు అధికారమున్న ఎల్లప్పుడూ కాపాడుతుంటాడు,,,,,, దాన కర్ణుడు నిస్వార్థపరుడు,,,,,,**

**సహజ సిద్ధంగానే అతని వరించిన అధికారం,,,,**

**ముక్కుసూటిగా మాట్లాడుతాడు ఆశకులొంగని మైనంపల్లి హనుమంతరావు**

, ప్రజా జ్యోతి రామాయంపేట జనవరి 9,,,, సేవలు చేయడం ప్రతిఫలం ఆశించడం అధికారం కోసం అర్రులు చాచడం రాజకీయ నైజం కానీ అధికారం రావాలని కొందరు సమయానికి డబ్బులను ఎరవేసి మాయ మాటలు చెప్పి అధికారాన్ని ప్రజలను పట్టించుకోని నాయకులు ఎందరో తెలంగాణ చరిత్రలో ఉన్నారు.కానీ రాజకీయం ఏ మాత్రం తెలియకుండానే స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేయాలని ఒక సంస్థను ఏర్పాటు చేసి దాని ద్వారా నిస్వార్థంగా గత 25 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న నాయకులు ప్రభుత్వం చేయని అత్యవసరాలు నిత్యవసరాలు పెళ్లిళ్లు ఆపదలో ఉన్నవారికి ఆరోగ్యం చెడిన వారికి సేవలు చేసిన ఘనత మైనంపల్లి హనుమంతరావుది. మైనంపల్లి సర్వీస్ సంస్థ ఏర్పాటు చేసి రామాయంపేట పరిసర మండలాల్లో గత 25 సంవత్సరాలు నుండి ట్యాంకుల ద్వారా నీరు ఇంటింటికి పంపించాడు. ఆరోగ్యం చెడి కానీ యజమాని మరణించిన కుటుంబాలకు కూడా వేల రూపాయలు అందించిన హనుమంత్ అన్న నిజంగానే నేటి స్వార్థపూరితమైన సమాజంలో నిస్వార్థ సేవలు అందిస్తూ కలియుగ దాన కర్ణుడుగా అంటే ఏమాత్రం కూడా పొరపాటు కాదు.ఏ



అవసరాలు లేని సమయంలోనే విద్యార్థులకు లక్షల్లో వేళల్లో స్టీలు గ్లాసులు పల్లాలు విరివిగా పంపిణీ చేశాడు.పేద పెళ్లిళ్లకు తన వంతు సాయంగా దన సాయం అందించాడు. ఎవరన్నా వచ్చి అనారోగ్యంగా ఉన్నారు ఆపదలో ఉన్నాము అని ఆయనను అడిగిన వెంటనే ఆర్థికంగా సహాయం అందించండి అని అక్కడికక్కడే చెప్పడం ఆయన నైజం. సామాజికంగానే కాకుండా క్రీడాకారులకు విద్యార్థులకు అనేక సహాయం అందించాడు. రామాయంపేట యువ జ్యోతి ఫుట్బాల్ అకాడమీకి గత రెండు సంవత్సరాల క్రితం 60 వేల రూపాయలతో క్రీడా సామాగ్రి దుస్తులు అందించాడు నేడు ఫుట్బాల్ అకాడమీ నుండి రాష్ట్రస్థాయిలో పదిమంది జాతీయస్థాయిలో నలుగురు ఎంతో కఠినమైన ఫుట్బాల్ క్రీడలు రామాయంపేట నుండి ఎన్నిక కావడం వెనుక ఆయన ఇచ్చిన సామాగ్రి సామర్థ్యం కూడా ఉంది ఏదైనా విషయాన్ని ముఖ్య సూటిగా చెప్పడం ఎవరినైనా న్యాయం కోసం ఎదిరించి మాట్లాడటం అవసరమైతే తనను నమ్మిన వారి కోసం న్యాయ పోరాటాన్ని కూడా సహకరిస్తాడు బోలా శంకరుడు రూపంలో ఉన్న హనుమంత్ అన్న మాట ఏ మాత్రం కూడా అబద్ధాలు కావు ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీకి అండదండలుగా హనుమంతుని రూపంలో నిలిచి ఉండడం ఆయన నమ్మిన బంటుగా ఉండడం ఆయన సహజం 15 సంవత్సరాల క్రితం వేల క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ కిట్లు అందించి క్రీడను అభివృద్ధి చేసిన ఘనత హనుమంత్ అన్నది రామాయంపేట ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థిగా గెలుపొందిన మైనంపల్లి హనుమంతరావు మెదక్ నియోజకవర్గం ఏర్పడ్డాక కూడా మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచాడు మల్కాజిగిరి నుండి ఎమ్మెల్యేగా గెలిచి కుమారుడు డాక్టర్ మైనంపల్లి రోహిత్ కోసం మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్ పై మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పద్మ దేవేందర్ రెడ్డిని ఓడించడంలో ముఖ్యపాత్ర పోషించాడు ఇప్పుడు అన్నీ తానై అందరికీ సహకారిగా ఉంటూ రోహిత్ రావు కూడా దిశా నిర్దేశం చేస్తూ ప్రజలు మనలను పొందుతున్న పుట్టినరోజు ఒక సంఘ సేవకుని ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండే నాయకుడు

# ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

అందోల్ తహసిల్దార్ మధుకర్ రెడ్డి

అందోలు, జనవరి09, (ప్రజాజ్యోతి): ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అందోల్ తహసిల్దార్ మధుకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని బిఎల్వోలు, సూపర్వైజర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియ 100శాతం పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన సూచించారు. గ్రామాలలో బిఎల్వోలు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేసి



ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించి అన్ని పనులను ఇంటింటికి తిరిగి పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు చేసిన మ్యాపింగ్ ప్రక్రియను కంప్యూటర్లో అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు. ఫీల్డ్ స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. 2002 ఓటరు జాబితా నుంచి 40 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని మ్యాపింగ్ చేసేలా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసిందన్నారు. బోగస్ ఓటరు జాబితాను నివారించేందుకే ఈ ప్రక్రియను 'ఎస్ఐఆర్ణ పేరుతో ఎన్నికల కమిషన్ తీసుకువచ్చిందన్నారు. అందుకు అనుగుణంగా గ్రామస్థాయిలో అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 55 మంది బిఎల్వోలు, 5 మంది సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## 20 న చలో ఇందిరా పార్క్

### తెలంగాణ పోరు దీక్షకు తరలి రావాలి

### నిరుద్యోగ తెలంగాణ సాంస్కృతిక సారధి పిలుపు

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) జనవరి 09: తెలంగాణ నిరుద్యోగ ఉద్యమ కళాకారుల సమస్యల పరిష్కారం కోసం, ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టబోయే "నిరుద్యోగ ఉద్యమ కళాకారుల పోరుదీక్ష" కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను నేడు మెదక్ జిల్లా కేంద్రంలో విడుదల చేశారు.?ఈ కార్యక్ర మం మెదక్ జిల్లా నిరుద్యోగ ఉద్యమ కళాకారుల సంఘం అధ్యక్షులు గుడాల సత్యనా రాయణ అధ్యక్షతన ఘనంగా జరిగింది.?ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుడాల సత్యనారాయణ మాట్లాడు తూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తమ ఆట పాటలతో చైతన్యం నింపిన కళాకారుల పరిస్థితి నేడు దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం గుర్తించి, తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరుదీక్ష ద్వారా ప్రభు త్వంపై ఒత్తిడి తీసుకురావ డమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.?ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లాలోని ప్రముఖ ఉద్యమ కళాకారులు ?కశీచన్ పల్లి బిక్షపతి,చీకోడ్ సాయిలు, శేఖర్ చారి,?అల్లారం ప్రేమ్ కుమార్,కొమ్ముల శ్రీశైలం గౌడ్, వడ్ల నవీన్,గుడాల చందుకళాకారులకు విజ్ఞప్తి చేశారు.

జిల్లాలోని నిరుద్యోగ ఉద్యమ కళాకారులు, కళాకారుల సంఘం ప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ నెల 20న జరిగే 'చలో ఇందిరా పార్క్ పోరుదీక్ష' ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని వారు స్పష్టం చేశారు.

## వడ్డెర ఓబన్న జయంతి వేడుకలను జయప్రదం చేద్దాం



కొల్చారం (ప్రజాజ్యోతి )జనవరి 11 వడ్డెర ఓబన్న జయంతి సందర్భంగా మెదక్ కలెక్టరేట్లో నిర్వహించే జయంతి వేడుకల కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వడ్డెర కుల బాంధవులు అధిక మొత్తంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు దుర్గా సాయిలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వడ్డెర కులస్తుల ఉనికిని వెలుగులోకి తెచ్చిన ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించడం వడ్డెర బంధువుల సమిష్టి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం వడ్డెర సంఘం అధ్యక్షులు జర్పాటి రాజు, మెదక్ మండల అధ్యక్షులు సంపంగి రమేష్, రాష్ట్ర నాయకులు వల్లపు శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దాంగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా పెద్దపూర్ ఎంపిక

### గ్రామాభివృద్ధికి ప్రభుత్వ ప్రత్యేక దృష్టి.. వెల్దుర్తి తహసిల్దార్ టి శ్రీనివాస్



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 9:** జిల్లా కలెక్టర్ మెదక్, తూప్రాన్ ఆర్డీవో ఆదేశాల మేరకు మండలంలో పెద్దపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10.00 గంటలకు పెద్దాపూర్ గ్రామంలో తహసీల్దార్ సమక్షంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న భూ సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో బర్త్ సర్టిఫికెట్ లేనివారు వెంటనే మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని, అలాగే మండలంలోని 10వ తరగతి విద్యార్థులందరూ కుల, ఆదాయం, నివాస ధ్రువపత్రాలకు మీసేవలో అర్జీ పెట్టుకోవాలని తహసీల్దార్ స్పష్టం చేశారు.గ్రామంలో ఉన్న ఇతర సమస్యలను కూడా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, ప్రతి శుక్రవారం గ్రామానికి సందర్శన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జె నర్సింగరావు నెల్లూరు సర్పంచ్ రంగారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

### మెరుపు వేగంతో ఖేడ్ కేడ్ మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి



నారాయణఖేడ్ జనవరి 9 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని నూతన సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం శంకుస్థాపనలు, ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నరు. ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని వివిధ మున్సిపల్ వార్డులలో నూతన సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలకు భూమి పూజ, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నరు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించలని, మెరుపు వేగంతో ఖేడ్ మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అన్నారు.

గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ పట్టణంలో చిన్న చిన్న సమస్యలను పరిష్కారం చేయలేరని, గతంలోని బిఆర్ఎస్ నాయకులు పట్టణంలోని ప్రధాన కాలనీలలో రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలు అవసరం ఉన్న వేయకుండా కాలయపన చేశారని, మా ప్రభుత్వం ఏర్పడ నాటి నుండి నేటి వరకు మున్సిపల్ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఇకముందు కూడా నారాయణఖేల్ మున్సిపల్ పట్టణాన్ని నెంబర్ వన్ స్థానంలో ఉంచుతామన్నారు. పట్టణంలోని అర్హులైన పేదలందరికీ ఇందిర మహిళలు అందజేస్తామన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అధిక మెజార్టీని ఇచ్చి నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ప్రజలకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, హౌసింగ్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ పట్టణ ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా హృదయాలలో చోటు దక్కించుకుంటున్న గుట్టపు మచ్చేందర్ సేవలు అను దినం ప్రజాసేవ



నారాయణఖేడ్ జనవరి 9 (ప్రజా జ్యోతి) నిత్యం ప్రజా సేవ చేస్తూ ప్రజా హృదయాలలో పేదరికం రూపు మార్పుడం కోసం చోటు దక్కించుకుంటున్న జి యం ఆర్ ఫౌండేషన్ సేవలని,అను దినం పేదల కన్నీటి చుక్కను కనుమరుగయ్యే విధంగా ప్రజాసేవ కోసం నిరంతరం కృషి చేస్తానని గుట్టపు మచ్చేందర్ తెలిపారు. పేదల ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తపన సిద్ధించే విధంగా ముందుకెళ్లడంలో ముందుంటానన్నారు. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం ఖానాపూర్ బి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాలె హన్మండ్లు తండ్రి సాలె కిష్టయ్య రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన విషయన్ని తెలుసుకొన్న గుట్టపు మచ్చేందర్ హుటా హుటిన తన టీం సభ్యులతో కలిసి వెళ్లి వారిని పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమం లో మార్డి బి ఆర్ ఎస్ పార్టీ ఉప అధ్యక్షులు కర్ణం రాజు,ఉప సర్పంచ్ చాకలి రాజు,బేగారి లక్ష్మయ్య,కుమ్మరి పెంటయ్య, ఇర్ల సాయిలు,చాకలి సంగయ్య, కుమ్మరి హన్మండ్లు,కుమ్మరి ఆంజనేయులు,గంపలు విఠల్, హన్మండ్లు ,కుమ్మరి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి

జహీరాబాద్, జనవరి 09( ప్రజా జ్యోతి న్యూస్ )హుగ్గేల్లీ గ్రామ మైదానంలో (హెచ్ పి ఎల్) క్రికెట్ పోటీలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ. విమల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ.నర్సింహారెడ్డి పాల్గొని క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుగ్గేల్లీ గ్రామంలో ప్రతి సంవత్సరం గ్రామ యువకులు ఈ (హెచ్ పి ఎల్) క్రికెట్ టోర్నీను నిర్వహించడం పట్ల హర్షవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమ్మరి.రాజు, గ్రామ వార్డు సభ్యులు బాల్ రాజు, నిఖిల్ మరియు కాంగ్రెస్ నాయకులు నర్సింహులు, సిద్దారెడ్డి, గోపాల్, ముస్తఫా, సురేష్, పోతురాజు రాములు మరియు హెచ్ పి ఎల్ క్రికెట్ టోర్నీ నిర్వహకులు, గ్రామ ప్రజలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## తునికి నల్ల పోచమ్మ హుండి ఆదాయం 5 లక్షల ,45 వేలు



కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి9 మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం హుండీ ఆదాయం రూ 5 లక్షల,45 వేల,476 రూపాయలు వచ్చినట్లు ఈఓ రంగారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం వద్ద శుక్రవారం ఈవో రంగారావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు శివప్ప ,, విగ్నేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాలుగు నెలల 20 రోజుల కు సంబంధించి అధికారులు, పోలీసులు, శ్రీ శివ కేశవ స్వచ్ఛంద సేవా సంస్థ ఉప్పల్ ,భక్తుల సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించాగా. రూ 5 లక్షల,45 వేల,476 రూపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఆదాయాన్ని దేవాదయ శాఖ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కూచన్ పల్లి ఈవో శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, ,మాజీ సర్పంచ్ సాయగౌడ్ , చెల్ల మల్లేశం బాలరాజు, ప్రభాకర్ చారి శంకర్ గౌడ్ ఏఎస్ఐ మల్లయ్య , గ్రామ పెద్దలు, ,ఆలయ సిబ్బంది రాజు, అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల్లో అవగాహన పెంపొందించడానికే గ్రామంలో క్రీడాజ్యోతి ర్యాలీ

### -అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్




అందోలు, జనవరి09, ( ప్రజాజ్యోతి):

'రూరల్ టు గ్లోబల్ల నినాదంతో మారుమూల ప్రాంత క్రీడాకారుల్లో అవగాహన పెంపొందించడానికి గ్రామంలో క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించినట్లు ఆందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో సర్పంచ్ సునితా మహిపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందోలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంత క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిల్లో పాల్గొనేందుకు ప్రోత్సహించడానికి, క్రీడాకారుల్లో అవగాహన పెంపొందించడానికి గ్రామీణ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు. రూరల్ టు గ్లోబల్ నినాదంతో మారుమూల ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడాజ్యోతి ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామంలో శుక్రవారం క్రీడాజ్యోతి ర్యాలీ జరిగిందని తెలిపారు. జనవరి 17 నుండి ప్రారంభమయ్యే ఈ పోటీల్లో 44 విభాగాలు ఉన్నాయని వీటిలో పాల్గొనేందుకు సబ్-జూనియర్ (14 ఏళ్ల లోపు), జూనియర్ (20 ఏళ్ల లోపు), మరియు సీనియర్ విభాగాలతో పాటు పారా గేమ్స్ కూడా నిర్వహించబడతాయని క్రీడల పట్ల ఆసక్తి కలవారు తప్పనిసరిగా ప్రభుత్వ అధికారిక వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని కాపాడతాయని, క్రీడల ద్వారా మంచి గుర్తింపును కూడా పొందవచ్చని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల్లో మన గ్రామం నుండి యువకులు పాల్గొని మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో రాణించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మన గ్రామం నుండి క్రీడల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన యువకులకు తమ వంతు సహకారం అందజేస్తామని చెప్పారు. ఈ క్రీడా ర్యాలీలో సర్పంచ్ సునీత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిపాల్, ఉప సర్పంచ్ పెంటయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ కార్యదర్శి నాగరాజు, మాజీ ఎంపిటిసి బాలయ్య, నాయకులు కలపల్లి ప్రభు, దుర్గయ్య, డి.ప్రభు, వెంకయ్య, రమేష్, మాణయ్య, రుబెన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి రవాణా పై ఎమ్మార్వో వివక్ష





### - రెవెన్యూ ఇన్స్పెక్టర్ వస్తున్నాడంటూ మభ్యపెట్టిన ఎమ్మార్వో

### - మండలంలో జోరుగా అక్రమ మట్టి రవాణా జరుగుతున్న అధికారులు నిద్రపోతున్నారు

### - మనోహరాబాద్ మండలంలో అధికార నిర్లక్ష్యంతో గుడ్డి గుర్రం పళ్ళు తోముతున్న కలెక్టర్ పట్టించుకోరా జిల్లా కలెక్టర్ సిద్ధసుద్ధి లేదా అంటున్న ప్రజలు

మనోహరాబాద్, జనవరి 09 ( ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామ పారిశ్రామిక వాడలోకి అనుమతి లేకుండా ఇష్టరాజ్యంగా అక్రమ మట్టి రవాణా జరుగుతున్న అధికారుల మొద్దు నిద్రలో ఉంటూ నిర్లక్ష్యం వహిస్తున్నారు

జిల్లా కలెక్టర్కు సిద్ధ శుద్ధతో పాలనాధికారిగా పనిచేయాల్సిన బాధ్యత లేదా అని పలువురు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు అండదండలతోనే ఈ అక్రమ మట్టిదంద నడుస్తుందని పలువురు అధికారులు తెలుపుతున్న పట్టించుకోకపోవడం శోచనీయమని పలువురు ఆరోపిస్తున్నారు. అయ్యా కలెక్టరు ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతుంటే చూసుకుంటూ ఊకుంటావా అని పలువురు ఆరోపిస్తున్న ముందుకు రావా అని అంటున్నారు కలువురు. ఇప్పటికైనా సిద్ధ శుద్ధితో ఎమ్మార్వో స్పందించి సంబంధిత అధికారులు మైనింగ్ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ స్పందించి మన రాబాద్ పై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు పాలనాధికారిగా పనిచేస్తున్నప్పుడు సిద్ధ శుద్ధతో చేయాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై ఎలాంటి అనుమతులు లేనప్పుడు ఎమ్మార్వో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు జిల్లా కలెక్టర్కు సమాజం కావాలని పలువురు వ్యక్తం చేస్తున్నారు. అయ్యా ఆర్డిఓ గారు అంటూ ఫోన్లు చేసిన లిఫ్ట్ చేయకపోవడం శోచనీయంగా మారిందని ఇలా కలెక్టర్ స్పందించి అక్రమ దందాకు తెరలై పాలని పలువురు ఆరోపిస్తున్న పట్టించుకోకపోవడం రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యమేని పలువురు ఆరోపిస్తున్నారు.

**మనోహరాబాద్ తాసిల్దార్ వివరణ:**

ఎలాంటి అనుమతి లేకుండా పట్టా బాగాలే పరిశ్రమలకు అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు అని చెప్పిన తాసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ను ముందుకు వస్తున్నారని మీడియాతో తెలిపి ఇలాంటి చర్యలు చేపట్టకపోవడంతో అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ వ్యవహారం జరుగుతుందని ప్రజా జ్యోతి నిర్ధారిస్తుంది.

# ఆల్ ఇండియా జాతస్థాయిలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నల్ల బ్యాడ్జీలతో నిరసన

కల్హే ర్ /నారాయణఖేడ్, జనవరి:9. ట(ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని ఆల్ ఇండియా జాతీయస్థాయిలో ఉపాధ్యాయుల సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు దశల పోరాటంలో భాగంగా మొదటి దశలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి పాఠశాల విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ అనంతసాగర్ పాఠశాల వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్ పాల్గొని మాట్లాడారు. సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) నుంచి మినహాయింపు ఇవ్వాలని, నూతన జాతీయ విద్యా విధానం--2020ను రద్దు చేయాలని



ఆయన డిమాండ్ చేశారు. అలాగే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు. విద్య రంగంలో ప్రైవేటీకరణను ఆపాలని కూడా ఆయన స్పష్టం చేశారు. రెండో దశ పోరాటంలో భాగంగా జనవరి 10న రాష్ట్రపతి, ప్రధానమంత్రి గార్లకు ఈమెయిల్ ద్వారా మెమోరాండాలు పంపనున్నట్లు తెలిపారు. మూడో దశలో ఫిబ్రవరి 5న ఢిల్లీలో జరగనున్న "చలో పార్లమెంటు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తసుట్ఫ్. జిల్లా కమిటీ సభ్యులు గంగ మోహన్, టీపీటీఫ్ బాధ్యులు గోవింద్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## రేగోడ్ లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

### సర్పంచ్ పర్వీన్ సుల్తానా చోటు మియా

ప్రజా జ్యోతి రేగోడ్ (9 జనవరి 2026): మండల కేంద్రమైన రేగోడులో డ్రై డే ఫ్రైడే యాక్టివిటీ లో భాగంగా నేడు స్పెషల్ శానిటైజేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామం లోని ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలని, నిల్వ ఉన్న నీటిలో లార్వా ఫామ్ అయి డెంగ్యూ దోమలు తయారు అయి అక్కడి ప్రాంతంలో ఉన్న జనాలకు కుట్టడం ద్వారా డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్వీన్ సుల్తానా చోటు మియా, ఉపసర్పంచ్ ఐ. ధనలక్ష్మ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ , వార్డు సభ్యులు గొల్ల భాస్కర్, మచుకురి సుజాత, మున్నూరి బుజ్జమ్మ, హెల్త్ సూపరిడెంట్ ఈశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫాజిల్, ఆశా వర్కర్లు ప్రభావతి, అంగన్వాడి టీచర్స్, కారోబర్ హరీశ్, గ్రామ పెద్దలు కృష్ణ , రమేష్, ఇతరులు పాల్గొనడం జరిగింది.

## అక్రమంగా తరలిస్తున్న పి డి ఎస్. బియ్యం లారీ పట్టివేత 200 క్వింటాళ్లు .

### సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్..



కల్హే ర్. 9. జనవరి ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ జాతీయ రహదారిపై ట 161ఊతెల్లవారు జామున.పూర్తిగా నమ్మదగిన సమాచారం తో తనిఖీ నిర్వహించగా మాసనపల్లి శివారులో గల రాజారం ధాభ వద్ద. కర్ణాటక రాష్ట్రం అయినా బీదర్ నుండి నిజాంసాగర్ వైపు తెలంగాణ ప్రభుత్వం చే నిషేదించబడిన. అ(క్రమంగా తరలిస్తున్న సుమారు 200 క్వింటాలు(20 టన్నులు) పి.డి.యస్. బియ్యం గల లారీని(టా 15 ఖణ 0159) పట్టుకుని (డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని అట్టి లారీని సివిల్ సప్లై డిటీ గారికి హ్యాండోవర్ చేయగా పంచనామా నిర్వహించడం జరిగింది. తాసిల్దార్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్ తెలిపారు.

# పేద ప్రజలకు సంక్షమ పథకాలు అందించాలి

## ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యశీ సబ్ కలెక్టర్ ఉమా హారతితో గుల్జపు మచ్చేందర్ వినతి



నారాయణఖేడ్ జనవరి 9 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి తో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుల్జపు మచ్చేందర్ మర్యాదపూర్వకంగాశు క్రవారం కలిశారు.ఈ సందర్భంగా గుల్జపు మచ్చేందర్ మాట్లాడుతూ.....నీరు పేద ప్రజలకు సంక్షమ పథకాలు అందించాలి, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యలో అని, నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధి కోసం మీ కృషి ఉండాలని, సబ్ కలెక్టర్ ఉమా హారతి తో గుల్జపు మచ్చేందర్ విన్నవించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు--ప్రజాప్రతినిధుల సమన్వయం ఎంతో అవసరమని తెలిపారు. అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తే సంక్షమ ఫలాలు నిరుపేద ప్రజలకు అందుతాయని, ఈ ప్రాంతం అభివృద్ధికి చెరుగని ముద్ర వేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అర్మ్య నాయక్, నారాయణఖేడ్ మున్సిపల్ 4వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, సందుపట్ల రాములు,హన్మండ్ల తదితరులు పాల్గొన్నారు.

# పిఎం ఉజ్వల యోజనను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలి

## -అందోలు మండల మాజీ బిజెపి అధ్యక్షులు శివచందర్

అందోలు, జనవరి09, (ప్రజాజ్యోతి): పిఎం ఉజ్వల యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత గ్యాస్ కనెక్షన్ ను దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని అందోల్ మండల మాజీ బిజెపి అధ్యక్షులు శివచందర్ అన్నారు. అందోలు పరిధిలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేసిన పీఎం ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. కొత్త రేషన్ కార్డులు కలిగి ఉండి, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పేరుతో కేంద్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్



కనెక్షన్ ను అందజేస్తుందని, ఈ సదుపాయం పొందేందుకు నిరుపేదలు సమీపంలోని గ్యాస్ ఏజెన్సీల వద్ద రేషన్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా ఆదాయ ధృవీకరణ పత్రం వంటి ప్రతులతో పాటు పాస్ ఫోటోలు అందజేసి లబ్ది పొందాలని సూచించారు. ఈ సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతీ కుటుంబానికి అందజేస్తుందని తెలిపారు. మోడీ ప్రభుత్వం 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్ట అన్న నినాదంతో సంక్షమ పథకాలను నిరుపేదలకు అందరికీ అందేలా కృషి చేస్తుందన్నారు. కట్టెల పొయ్యితో నిరుపేద ఇంటి మహిళల ఆరోగ్యం పాడు కాకుండా చూసేందుకు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఈ ఉజ్వల్ యోజన కార్యక్రమం అని అన్నారు. ఇటీవల కొత్త రేషన్ కార్డులు వచ్చిన వారంతా కొత్త గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు.




## సిర్గాపూర్ లో చీఫ్ మినిస్టర్ కప్ టార్చ్ ర్యాలీ

సిర్గాపూర్ జనవరి 09(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం చీఫ్ మినిస్టర్ కప్ టార్చ్ ర్యాలీ ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ ర్యాలీ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు పటేల్ ప్రత్యేకంగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత క్రీడలలో రాణించి మండలానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో స్థానిక ప్రభుత్వ పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరం శ్రీనివాస్ పర్యవేక్షణలో విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ర్యాలీని మరింత రంజుగా మార్చారు. ఉపాధ్యాయులు కూడా తమ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ర్యాలీతో పాటు మండల కేంద్రంలో నడిచారు. గ్రామంలోని ప్రజలు, యువత, క్రీడాభిమానులు ర్యాలీని అద్భుతంగా స్వాగతించి, గ్రామమంతా ఉత్సాహ వాతావరణం నెలకొంది. ర్యాలీ గ్రామం ప్రధాన వీధుల మీదుగా పర్యటించి, చివరకు గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ముగిసింది.

## కడ్పల్ గ్రామ అభివృద్ధికి కృషిచేస్తా: సర్పంచ్ విమల విట్టల్ రెడ్డి



సిర్గాపూర్ జనవరి 09(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడపల్ గ్రామన్ని అభివృద్ధికి కృషిచేస్తానని సర్పంచ్ మల్లగారి విమల అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళలకు ఇందిరా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎంపీ, ఎమ్మెల్యే చొరవతో గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గూడూరి రమేష్, వార్డ్ మెంబర్లు ఉన్నారు.



## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన ఉపాధ్యాయుడు యు. వినయ్ కుమార్



కల్హేర్. 9. జనవరి ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని నారా నియోజకవర్గ ప్రాంతానికి చెందిన యు వినయ్ కుమార్ కొరకు జిల్లా అయిన కామారెడ్డి వేదికగా ఈ నెల 7 నుండి 9 వ తేదీ వరకు జరిగిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని, ఉపాధ్యాయ విభాగంలో విజేతగా నిలిచిన నారాయణఖేడ్ ప్రాంతవాసి ఉప్పరి వినయ్ కుమార్ జనవరి 18 నుండి 23 తేదీలలో సంగారెడ్డి జిల్లా ముత్తంగిలో జరగబోయే సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కి ఎంపికయ్యారు. ఈయన నిజాంపేట్ మండలంలోని ర్యాలమడుగు ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తు "ఇంటరాక్టివ్ మ్యాథ్స్ కార్నరు అనే అంశానికి సంబంధించి మొదటి నుండి పదవా తరగతి వరకు సుమారుగా 250 ప్రాజెక్టులను కృత్యాధార పద్ధతిలో బోధిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నందుకు ప్రశంసలు అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం పొంది, దక్షిణ భారతదేశ స్థాయి వైజ్ఞానిక పోటీలకు ఎంపికైనందుకుగాను పట్ట భద్రుల శాసన మండలి సభ్యులు అంజిరెడ్డి గారు, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ గార్లు వినయ్ కుమార్ గారికి జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వీరికి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రావీణ్య గారు, జిల్లా విద్యాధికారి శ్రీ ఎస్.వెంకటేశ్వర్లు గారు, డి.సి.ఇ.బి సెక్రటరీ లింబాజి గారు, జిల్లా సైన్స్ అధికారి పి . సిద్ధారెడ్డి , నిజాంపేట్ మండల విద్యాధికారి వి.రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగసుజాతరాణి సంవత్సరం ఉపాధ్యాయ మరి బంధుమిత్రులు అభినందించారు

## మగ్దూం మొహియుద్దీన్ పేరుతో పేటలో ప్రెస్ కార్యాలయం



### -ప్రారంభోత్స కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, జర్నలిస్టులు

అందోలు, జనవరి09, (ప్రజాజ్యోతి): కమ్యూనిస్టు యోధుడు ఉర్దూ కవి మగ్దూం మొహియుద్దీన్ పేరుతో జోగిపేట పట్టణంలో జర్నలిస్టులు ప్రెస్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులు, గ్రామీణ ప్రాంత విలేకరులు కలిసి మగ్దూమ్ మోహియుద్దీన్ పేరుతో ఇటీవల ప్రెస్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని కార్యకలాపాల నిర్వహణ కోసం ఓ ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ప్రెస్ కార్యాలయ ప్రారంభంలో భాగంగా అసోసియేషన్ సభ్యులు శుక్రవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి, మగ్దూమ్ మోహియుద్దీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులను శాలువాతో సత్కరించారు. అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు సత్యం, అధ్యక్షులు రమేష్ లు మాట్లాడుతూ.. మహానీయుడు మగ్దూమ్ మొహియుద్దీన్ పేరిట జోగిపేట పట్టణంలో ప్రెస్ అసోసియేషన్ కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యాలయం మగ్దూం మొహియుద్దీన్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో ప్రజల సమస్యల పరిష్కార వేదికగా, బడుగు బలహీన వర్గాల గొంతుకగా పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా స్థానికంగా ఉన్న సంఘాలు, యూనియన్లు, పాత్రికేయులు అందరూ తమకు సమానమే అని అన్నారు. అటు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ నికార్సయిన, నిజమైన వార్తలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల సాధన తమ వంతు పోరాటం ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో సభ్యుల మధ్య ఎలాంటి విభేదాలకు తావు లేకుండా సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, సిపిఎం పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులతోపాటు పలు జర్నలిస్టు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్య అతిథులకు యూనియన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మాయి కోడ్ గ్రామ అభివృద్ధికి అధికారుల కృషి కీలకం సర్పంచ్ కర్ణం కృష్ణ

నారాయణఖేడ్ జనవరి 9 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని మాయి కోడ్ గ్రామ సర్పంచ్ కర్ణం కృష్ణ ఆధ్వర్యంలో ఎంపీడీవో చంద్రశేఖర్, తాసిల్దార్ విష్ణు సాగర్ వివిధ శాఖ అధికారులకు మర్యాదపూరం కలిసి శుక్రవారం ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ..... గ్రామ అభివృద్ధికి అధికారుల కృషి ఎంతో అవసరమని తెలిపారు. సంక్షమ పథకాలు, అభివృద్ధికి ఆర్థిక నిధులు అందించడంలో, వివిధశాఖ అధికారుల సహకారం మాయికోడ్ గ్రామానికి ఎంతో అవసరం అన్నారు. మా గ్రామంలో ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారానికి చొరవ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, గ్రామ మాజీ సర్పంచ్ అనిత సుధాకర్,మాజీ సర్పంచ్ కీర్తిశేషులు మానెమ్మ కుమారుడు ఆశయ్య,బీజేపీ మనూర్ మండల అధ్యక్షులు ఈశ్వరప్ప,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీను పాటిల్,ఉమాకాంత్, విట్టల్, ఎల్గో యి సుబ్బన్న కుమారుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన
### విద్యార్థులకు సంక్రాంతి కానుకలు అందజేసిన జీఎంఆర్ వరలక్ష్మ ఫౌండేషన్



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 09: రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శివ్వంపేట మండలంలోని హనుమాన్ నగర్ ఎంపిపిఎస్ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ,రహదారులపై ప్రయాణించే సమయంలో పాటించాల్సిన నియమాలను వివరించారు.ముఖ్యంగా చిన్న వయస్సులోనే రోడ్డు భద్రతపై అవగాహన ఉండాల్సిన అవసరాన్ని తెలిపారు.అనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థులందరికీ గాలిపటాలు,ముగ్గుల రంగులు,బిస్కెట్లు మరియు స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పండుగ ఆనందంతో పాటు రోడ్డు భద్రతపై చైతన్యం కలిగిందని ఉపాధ్యాయులు,గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థిని వినాలిగా విద్యార్థులు పాల్గొన్నారు,

# కేజీబీవీలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలి

## మెదక్ ఆర్డీఓ రమాదేవి





మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 09: కస్తూరిబా గాంధీ బాలికలఅబక్రీక్రీ విద్యాలయాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే ప్రధాన అంశమని మెదక్ ఆర్డిఓ రమాదేవి అన్నారు. శుక్రవారం రామాయంపేట కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని ఆది ఓ రమాదేవి అబక్రీక్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అబక్రీక్రీ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం కస్తూరిబా గాంధీ విద్యాలయాలను సంక్రాంతి సెలవుల వారం రోజులలో అబక్రీక్రీ క్లీన్ అండ్ గ్రీన్ పరిశుభ్రంగా ఉంచేందుకు చేపట్టాల్సిన చర్యలు, మెరుగైన వసతులు కల్పించడానికి తదితర అంశాలపై పరిశీలించడం జరిగిందని. అన్ని అంశాలను పరిగణనకు తీసుకొని నివేదికలు అందజేయడం జరుగుతుందని. ముఖ్యంగా కేజీబీవీలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలని మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ స్టోర్ రూమ్, తరగతి గదులు పరిశుభ్రంగా ఉందేందుకు అబక్రీక్రీ పటిష్ట కార్యాచరణ చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న వసతులు అబక్రీక్రీ, ఇంకా మెరుగైన వసతులు వీటిపై ప్రత్యేక అధికారుల ద్వారా ప్రణాళిక తయారు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రిన్సిపల్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్లో పోల్ లో చిట్టిలు పంచిన వారికీ డబ్బులు చెల్లించకుంటే
# సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం

## ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి డిమాండ్



నారాయణఖేడ్ జనవరి 9 (ప్రజా జ్యోతి)స్థానిక ఎలక్షన్లో పోల్ లో చిట్టిలు పంచిన వారికీ డబ్బులు చెల్లించకుంటే సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం అని ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి డిమాండ్ చేశారు. బిఎల్ఓ లతో వెట్టిచాకి చేయిస్తున్న అధికారులు డబ్బులు ఇచ్చే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఎంపీడీవోలను సస్పెండ్ చేయాలి తెలిపారు. వారికి డబ్బులు ఇవ్వాల్సింది ఉన్న ఎంపీడీవో నిర్లక్ష్యం పూర్తిగా కనబడుతుందని, దీనివల్ల అనేకమంది ఇబ్బంది పడ్డారని, కొందరి అంగన్వాడీ టీచర్లకు ఎలక్షన్ డ్యూటీ పడ్డ వారికి బిఎల్ఓ ఉన్నవారు పోల్ చిట్టీలు పంచి పోవాల్సిందని టార్చర్ కూడా చేయడం అనేది జరిగిందన్నారు. అవన్నీ తట్టుకోని వాళ్ళు పోల్చిటీలు కూడా పంచి అనేకమంది వారు ఎలక్షన్ డ్యూటీ కూడా చేయాల్సిన పరిస్థితి కూడా ఏర్పడ్డదని, అలాంటి పరిస్థితిలో పనిచేసిన వారికి డబ్బులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. అనేక గ్రామాలలో పాయింట్ పర్సెంట్ గా విలేజ్లో పనిచేసిన వారికి సంబంధించిన డబ్బులు ఇవ్వకపోవడం బాధాకరం వారికి కూడా డబ్బులు ఇవ్వాలని అట్లనే గ్రామపంచాయతీ సిబ్బంది కూడా పనిచేశారని, వారు ఎన్ని రోజులు చేశారు వారందరి కి కూడా డబ్బులు చెల్లించే విధంగా అధికారులు చూడాలని విజ్ఞప్తి చేశారు ఒకవేళ స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కూడా చేపడతామని హెచ్చరించారు. తక్షణమే డబ్బులు చెల్లించాలన్నారు. ఒకవేళ చెల్లించకుంటే సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# సంస్కృతి సంబరాల వేదికగా మారిన శ్రీ చైతన్య పాఠశాల

## సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు ముందస్తు సంక్రాంతి సంబరాలు




తూప్రాన్ ప్రజాజ్యోతి జనవరి 8: తూప్రాన్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రాంగణం శుక్రవారం సంక్రాంతి పండుగ ఉత్సాహంతో కళకళలాడింది. పండుగ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థినులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని పాఠశాలను పల్లె వాతావరణంతో నింపారు. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు అలంకరించగా, విద్యార్థులు మట్టితో బొమ్మరిల్లులు నిర్మించి సంక్రాంతి ప్రత్యేకతను చాటారు. పాఠశాల ఆవరణలో గాలిపటాలు ఎగరవేస్తూ ఆనందంగా పండుగను ఆస్వాదించారు. అనంతరం అందరూ కలిసి భోగి మంటలు వెలిగించి, పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సంక్రాంతి సంబరాలను ఉల్లాసంగా జరుపుకున్నారు. పిల్లల ఆనందోత్సాహాలతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రామ కృష్ణారావు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుతు న్నామని అయన తెలిపారు. ఈ వేడుకల్లో డీన్ ప్రసాద్, ప్రైమరీ ఇన్చార్జ్ రెహనా, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.